News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :276 | ఖమ్మం | సోమవారం నవంబర్ 17, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




## ఐ బొమ్మ, బప్పం.. బంద్

- నిర్వాహకుడు రవితోనే మూసివేయించిన పోలీసులు
- విచారణలో కీలకాంశాలు వెలుగులోకి

ఒకే ఒక్కడు.. వేల సినిమాలు పైరసీ చేశాడు. ఓటీటీ సర్వర్లను హ్యాక్ చేసి పలు భాషల సినిమాలు, వెబ్‌సిరీస్‌లను డౌన్‌లోడ్ చేసి.. ఉచితంగా వీక్షించేలా ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్లను రూపొందించాడు. ఎవరికీ దొరక్కుండా అప్పుడప్పుడూ విదేశాలకు వెళ్లి వస్తూ హైదరాబాద్‌లోనే ఉంటున్నాడు. వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్(వీపీఎన్)తో వేర్వేరు ప్రాంతాల నుంచి వెబ్‌సైట్ నిర్వహిస్తున్నట్లు ఏమార్చాడు. విదేశం నుంచి వస్తూ అనూహ్యంగా పోలీసులకు చిక్కాడు. ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి (40)ని కూకట్‌పల్లిలోని అతడి నివాసంలో శనివారం నగర సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. నిందితుడు రవి రూపొందించిన ఐ బొమ్మ, బప్పం పైరసీ సినిమాల వెబ్‌సైట్లను సైబర్‌క్రైమ్ పోలీసులు అతడితోనే డొమైన్ నుంచి తొలగింపజేశారు. నిందితుడిపై ఇప్పటివరకూ 5 కేసులు నమోదయ్యాయి.


వివరాలు 2లో..

## మహోన్నత వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు




- స్ఫూర్తి ప్రదాతలకు రామోజీ అవార్డులు
- విభిన్న రంగాల్లో ప్రతిభ చూపిన ఏడుగురికి ప్రదానం
- జ్ఞాపిక, ప్రశంసాపత్రంతోపాటు రూ.10లక్షల చొప్పున నగదు బహుమతి
- ఉపరాష్ట్రపతి, తెలంగాణ గవర్నర్, తెలుగు రాష్ట్రాల సీఎంలు సహా ప్రముఖుల హాజరు
- ఏటా అవార్డులు ప్రదానం చేస్తామని రామోజీ గ్రూపు ప్రకటన
- రామోజీ ఇంగ్లిషు-తెలుగు, తెలుగు-తెలుగు నిఘంటువుల ఆవిష్కరణ





హైదరాబాద్, నవంబర్ 16: రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు దివంగత రామోజీ రావు మహోన్నత వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలని పలువురు ప్రముఖులు కీర్తించారు. హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో 2025 రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు పాల్గొని రామోజీ రావు సమాజానికి చేసిన సేవని గుర్తు తెచ్చుకున్నారు. ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి రామోజీ రావు చేరుకున్న శిఖరాలు అనితర సాధ్యాలని వారంతా ముక్తకంఠంతో అభివర్ణించారు. రామోజీ రావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేశ ఉపరాష్ట్రపతి, తెలంగాణ గవర్నర్, తెలుగురాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, బండి సంజయ్ ఇలా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరై రామోజీరావు సాధించిన విజయాల్ని గుర్తు చేసుకున్నారు. పాత్రికేయ రాజర్షి రామోజీరావు అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రశంసించారు. అక్షర శక్తికి సరికొత్త నిర్వచనమిచ్చిన రామోజీరావు స్వయం కృషి, క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, కార్యదీక్షతలే ఆయుధాలుగా అనేక రంగాల్లో విజయాలు సాధించి భవిష్యత్ తరాలకు మార్గదర్శనం చేశారని కీర్తించారు. తెలుగు ప్రజల గుండెల్లో రామోజీ రావు స్థానం శాశ్వతమని, రామోజీరావులా ప్రజా జీవితం పై ముద్రవేసిన వ్యక్తి ఇటీవలి కాలంలో మరొకరు లేరని కొనియాడారు. రామోజీరావు నిబద్ధత కలిగిన వ్యక్తి అని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అన్నారు. రామోజీరావు ఎప్పుడూ అధికారాన్ని కోరుకోలేదని, ఎప్పుడూ తన పత్రికను స్వప్రయోజనాల కోసం వాడుకోలేదని చెప్పుకొచ్చారు. సారా వ్యతిరేక,

వివరాలు 2లో..

## దిల్లీ పేలుడు ఘటన.. మరో వైద్యురాలు అరెస్ట్



న్యూ దిల్లీ: దేశ రాజధాని దిల్లీ లోని ఎర్రకోట సమీపంలో కారు పేలుడు ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటనతో అప్రమత్తమైన భారత భద్రతా బలగాలు దేశ వ్యతిరేక శక్తుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. ముఖ్యంగా వైట్ కాలర్ టెర్రరిజం పైనే దృష్టి సారించాయి. జమ్మూ కాశ్మీర్ లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న హర్యానాకు చెందిన వైద్యురాలు ప్రియాంక శర్మను అదుపు లోకి తీసుకున్నట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. జైషే మహ్మద్, అన్సార్ గజ్వత్ ఉల్ హింద్ అనే ఉగ్రసంస్థలతో సంబంధమున్న అదీల్ అహ్మద్, ముజమ్మిల్ షకీల్, షాహిన్ అనే ముగ్గురు డాక్టర్లును ఇటీవల అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. వారిలో ఒకరైన అదీల్ అహ్మద్‌తో ప్రియాంక శర్మకు పరిచయం ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆదివారం నాడు జమ్ముకాశ్మీర్ అనంత్ నాగ్ లో ప్రియాంక ఉంటున్న హాస్టల్ పై దాడి

వివరాలు 2లో..

## అయ్యప్ప భక్తులకు డాక్టర్ల ముఖ్య సూచన



కేరళ, నవంబర్ 16: స్వామియే శరణం అయ్యప్ప, కార్తీక మాసం మొదలు మకర సంక్రాంతి వరకు ఎక్కువగా వినిపించే శరణు ఘోష. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది అయ్యప్ప స్వామి భక్తులు మాల ధారణ చేసి 41 రోజులు పాటు నియమనిష్టలతో స్వామివారిని పూజిస్తారు.

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు.. నేడు సుప్రీంకోర్టులో విచారణ

- అసెంబ్లీ స్పీకర్‌కు అక్టోబర్ 31తో ముగిసిన గడువు
- మరో 8 వారాల పొడిగింపు కోరిన స్పీకర్ కార్యాలయం
- స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసిన కేటీఆర్
- ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని మరో పిటిషన్
- సీజేఐ జస్టిస్ గవాయి ధర్మాసనం ముందుకు అన్ని పిటిషన్లు



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై దాఖలైన పిటిషన్లపై ఈరోజు సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ పూర్తి చేయడానికి

వివరాలు 2లో..

## చలికి వణుకుతున్న జనం



రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. దీని ఫలితంగా చలి తీవ్రత అనూహ్యంగా పెరగడంతో సామాన్య ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. రాష్ట్రంలో కనిష్ట ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది కనిష్ట ఉష్ణోగ్రతలు దాదాపు సగం వరకు తగ్గినట్లు

వివరాలు 2లో..

## స్థానిక ఎన్నికలపై నేడు తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం.. బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ

- ఈ నెల 24లోగా షెడ్యూల్ ప్రకటించాలని హైకోర్టు ఆదేశం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవోను కొట్టివేసిన కోర్టులు
- 50 శాతం పరిమితికి లోబడే ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి
- 42 శాతం టికెట్లు బీసీలకు కేటాయించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎన్నికలు ఆలస్యమైతే కేంద్ర నిధులు నిలిచిపోయే ప్రమాదం



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల 24వ తేదీలోగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని హైకోర్టు గడువు విధించిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న కేబినెట్ సమావేశంల

వివరాలు 2లో..

## 20 న కొలువుదీరనున్న బిహార్ ప్రభుత్వం, హాజరుకానున్న మోదీ




న్యూ దిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎన్డీయే కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు సన్నద్ధమవుతోంది. ఈ నెల 20 న ప్రమాణ స్వీకారం ఉంటుందని ఎన్డీయే వర్గాల సమాచారం. ఇందు కోసం భారీ ఏర్పాట్లకు ప్లాన్ చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పలువురు కేంద్ర మంత్రులు, కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ వేడుకలో పాల్గొనున్నారు. జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ కుమార్ ఝా సహా పలువురు ఎన్డీయే సీనియర్ నేతలు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తో సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వం ఏర్పాటు, మంత్రి వర్గం కూర్పు తదితర అంశాల పై చర్చ జరిగింది. కేబినెట్ కూర్పునకు సంబంధించి ఒక ఫార్ములా పైనా చర్చించనట్టు సమాచారం. ఈ ఫార్ములా ప్రకారం ఎన్డీయే లోని పార్టీలకు ఆరుగురు ఎమ్మెల్యేలకు ఒక మంత్రి పదవి చొప్పున

వివరాలు 2లో..

## చమురు కొనుగోలులో అక్టోబర్ నెలలో రెండో స్థానంలో భారత్



న్యూ దిల్లీ : అమెరికా ఆంక్షలు విధించినా రష్యా నుంచి చమురు కొనుగోలులో భారత్ ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు. రష్యా నుంచి ఇంధనం కొనుగోలులో భారత్ రెండో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో చైనా ఉంది. ఈ విషయాన్ని సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ సంస్థ వెల్లడించింది. ఒక్క అక్టోబర్ నెల లోనే దాదాపు 2.5 బిలియన్ యూరోల విలువ కలిగిన చమురును రష్యా నుంచి భారత్ కొనుగోలు చేసినట్లు స్పష్టం చేసింది.

వివరాలు 2లో..

# మహోన్నత వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు

మొదటి పేజీ తరువాయి

సమాచార హక్కు ఉద్యమాలను రామోజీరావు ప్రోత్సహించారని, ప్రజాస్వామ్య పరిరక్షణలో రామోజీరావు కీలక పాత్ర పోషించారని జస్టిస్ రమణ కీర్తించారు. రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమం ప్రశంసనీయమని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, మానవ సేవ, సైన్స్ అండ్ టెక్నాలజీ, కళ-సంస్కృతి, మహిళా సాధికారత, యూత్ ఐకాన్ విభాగాల్లో అవార్డులివ్వడం హర్షణీయమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. సమాజసేవలో ప్రజల్ని భాగస్వాములను చేసిన వ్యక్తి రామోజీరావు అని, ఎలాంటి విపత్తు వచ్చినా తనదైన శైలిలో సేవలు అందించారని చంద్రబాబు తెలిపారు. రామోజీరావు ఒక్క పిలుపు ఇస్తే ప్రజలు బాగా స్పందించేవారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఒక సీఎంగా తెలుగు భాషను కాపాడేందుకు ఏమైనా చేస్తానని, రామోజీ రావు స్ఫూర్తిగా తెలుగు భాష సంరక్షణ కోసం ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా చంద్రబాబు మాట ఇచ్చారు. రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణకు గర్వకారణంగా నిలిచాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరమంటే నాలుగు అద్భుతాలు గుర్తొస్తాయని, అందులో మొదటిది ఛార్మినార్, రెండోది గోల్కొండ, మూడోది హైటెక్ సిటీ, నాలుగు రామోజీ ఫిల్మ్‌సిటీ అని సీఎం చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ ఆస్కార్ అవార్డుల వరకు ఎదిగిందంటే ఇందులో రామోజీ ఫిల్మ్ సిటీ ఎంతో తోడ్పాటునందించిందని సీఎం తెలిపారు. ఉదయం లేవగానే ఈనాడు పేపర్ చదవడం రాత్రి ఈటీవీ న్యూస్ చూసి నిద్రపోవడం తెలుగు ప్రజలకు రామోజీరావు అలవాటుగా మార్చారని రేవంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన, సమాజహితమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఏడుగురికి రామోజీ ఎక్స్‌లెన్స్ జాతీయ అవార్డులు దక్కాయి. వీరిలో అమలా రూయా (గ్రామీణాభివృద్ధి), శ్రీకాంత్ బొల్లా (యూత్ ఐకాన్), మాధవీలత (సైన్స్ అండ్ టెక్నాలజీ), ఆకాశ్ టాండన్ (మానవసేవ), ప్రసన్న శ్రీ (కళ-సంస్కృతి), జైదీప్ హార్దికర్ (జర్నలిజం), పల్లవి ఘోష్ (మహిళా సాధికారత) ఉన్నారు.

# ఐ బొమ్మ, బప్పం.. బంద్

మొదటి పేజీ తరువాయి

**రెండు కంపెనీలు.. ప్రేమ వివాహం**

ఏపీలోని విశాఖకు చెందిన ఇమ్మడి రవి హైదరాబాద్‌లోనే ఇంజినీరింగ్ చదివాడు. ముంబయిలో ఎంబీఏ పూర్తిచేశాడు. ప్రేమించి పెళ్లాడిన యువతితో మనస్పర్థలు తలెత్తడంతో నాలుగేళ్ల క్రితం విడిపోయారు. చదువులో చురుగ్గా ఉండే ఇతడు కొంతకాలం సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేశాడు. అనంతరం గెట్టింగ్ అప్, ఈఆర్ ఇన్ఫోటెక్ పేర్లతో ఐటీ కంపెనీలు ప్రారంభించాడు. కొన్నాళ్లకు వాటిని మూసివేశాడు. 2018 నుంచీ కూకట్‌పల్లిలోని గేటెడ్ కమ్యూనిటీలో ఒంటరిగా ఉంటూ తరచూ విదేశాలకు వెళ్లొస్తున్నాడని స్థానికులు తెలిపారు. కొన్నేళ్ల క్రితం ఓటీటీ సర్వర్లను హ్యాక్ చేసి సినిమాలు, వెబ్‌సిరీస్‌లను పైరసీ చేయడం ప్రారంభించాడు. వాటి కోసం 100కు పైగా వెబ్‌సైట్లను కొనుగోలు చేశాడు. పైరసీ గుట్టు బయటపడి ఒక వెబ్‌సైట్‌ను తొలగించినా మిగిలిన వాటిని ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకునేవాడు. కూకట్‌పల్లిలోని అతడి నివాసంలో పోలీసులు కొన్ని హార్డ్‌డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో రెండు వేల సినిమాల వరకు ఉండొచ్చని అంచనాకు వచ్చారు. వెబ్‌సైట్లలో సినిమాలు తొలగించినా మరోసారి అప్‌లోడ్ చేసేందుకు హార్డ్‌డిస్క్‌లో నిల్వ చేసినట్టు పోలీసుల ఎదుట రవి అంగీకరించినట్లు సమాచారం. అతడు పైరసీ నెట్‌వర్క్‌ను ప్రపంచస్థాయిలో విస్తరించినట్టు ప్రాథమికంగా గుర్తించారు. యూకే కేంద్రంగా ఇతడి నేతృత్వంలో కొన్ని సాంకేతిక బృందాలు పనిచేస్తున్నట్టు తెలిసింది. నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న హార్డ్‌డిస్క్‌లు, కంప్యూటర్లు, సెల్‌ఫోన్లను పోలీసులు విశ్లేషిస్తున్నారు. ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా మరికొన్ని కీలక అంశాలు బయటకు వచ్చే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు.

తెరవెనుక కథ ఇది... పైరసీ రాకెట్ వెనుక అసలు సూత్రధారులు ఎవరనేది తేలాల్సి ఉంది. వెబ్‌సైట్లలో ఉచితంగా కొత్త సినిమా వీక్షించే అవకాశం కల్పించటం వెనుక అసలు మర్మం ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు ప్రచారం కల్పించడమేనని పోలీసులు నిగ్గు తేల్చారు. నిందితుడి నెట్‌వర్క్‌ను ఛేదిస్తే మరింత సమాచారం బయటపడుతుందని భావిస్తున్నారు. ఈ నిమిత్తం చంచల్‌గూడ జైలులో ఉన్న రవిని పోలీసు కస్టడీకి తీసుకోనున్నారు.

**‘తప్పుడు దారిలో నడిచి చెడ్డపేరు తెచ్చాడు’**

ఇమ్మడి రవికుమార్ సొంతూరు విశాఖ నగర పరిధి పెదగదిలి సమీపంలోని సాలిపేట. తాజాగా హైదరాబాద్ పోలీసులు రవిని అరెస్టు చేయడంతో మీడియా అతని తండ్రి అప్పారావును కలిసి.. రవి గురించి ఆరా తీసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమారుడితో తనకు కొన్నేళ్లుగా సంబంధాలు లేవని పేర్కొన్నారు. తప్పుడు మార్గంలో నడిచి కుటుంబానికి చెడ్డపేరు తెస్తున్నాడని వాపోయారు.

# అయ్యప్ప భక్తులకు డాక్టర్ల ముఖ్య సూచన

మొదటి పేజీ తరువాయి

ప్రతి ఏటా మండలపూజా మహోత్సవం, మకరవిళక్కు సమయంలో అయ్యప్ప భక్తులు మాలధారణ చేసి కేరళ లోని శబరిగిరీశుడిని దర్శించుకుంటారు. మండలపూజా మహోత్సవంలో భాగంగా నవంబర్ 16 వ తేదీ నుంచి శబరిమల లోని అయ్యప్పస్వామి గుడి తలుపులు తెరుచుకున్నాయి. ఈ రోజు నుంచి అయ్యప్ప స్వామి తన భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు. ఇక ఇప్పటికే అయ్యప్ప మాల వేసిన లక్షలాది మంది భక్తులు, అయ్యప్పను దర్శించుకు నేందుకు శబరిమలకు వెళ్తున్నారు. ఈసారి శబరిమలకు భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉండటంతో కేరళ వైద్యారోగ్య శాఖ కీలక ప్రకటన జారీ చేసింది. శబరిగిరీశుడిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు పలు సూచనలు చేసింది. ‘బ్రెయిన్ ఫీవర్’ పట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని కోరింది. కేరళలో ఇటీవల ప్రమాదకరమైన ప్రైమరీ అమీబిక్ మెనింజోఎన్సెఫలైటిస్ (పామ్) వ్యాధి - దీనిని ‘బ్రెయిన్ ఈటింగ్ అమీబా’ ఫీవర్ అని, మెదడు వాపు వ్యాధి అని పిలుస్తుంటారు. దీని బారిన పడకుండా పలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. భక్తులు శబరిమల సన్నిధానం లోని నదులు, చెరువులు, కాలువల్లో స్నానం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని కోరింది. నీటిలో నెగ్లెరియా ఫంలెరి అనే అమీబా ఉండే అవకాశం ఉందని, ఇది ముక్కు ద్వారా మెదడుకు చేరి ప్రమాదకర స్థితిని తీసుకురావొచ్చని పేర్కొంది. దీనికి సంబంధించి కేరళ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ విజయ్ కుమార్ పురుషోత్తం పలు సూచనలు చేశారు. భక్తులు స్నానం చేసేటప్పుడు నదులు, సెలయేర్ల నీరు ముక్కు ద్వారా లోనికి పోకుండా చూసుకోవాలన్నారు. తలనొప్పి, జ్వరం, వాంతులు, మూర్ఛలు వంటి సూచనలు కనిపించినప్పుడు వెంటనే వైద్యుల సాయం తీసుకోవాలని కోరారు. త్వరితగతిన డయాగ్నసిస్ లేకపోతే ప్రాణాపాయం సంభవించే అవకాశం కూడా ఉందని హెచ్చరించారు.

# చలికి వణుకుతున్న జనం

మొదటి పేజీ తరువాయి

వాతావరణ శాఖ స్పష్టం చేసింది. సాయంత్రం ఆరు గంటల నుంచే చల్లని గాలులు వీచడం ప్రారంభమై, తెల్లవారుజామున 4 నుంచి 6 గంటల మధ్య అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, ఏజెన్సీలలో ఈ చలి ప్రభావం అధికంగా ఉంది. అనేక చోట్ల ప్రజలు చలి నుంచి ఉపశమనం పొందడానికి మంటలు వేసుకుంటున్నారు. ఉదయం పూట కూడా చలి ప్రభావం కొనసాగుతుండటంతో, వృద్ధులు, చిన్నారులు ఇళ్లలోంచి బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. రాగల మూడు రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీల సెంటీగ్రేడు నుండి 4 డిగ్రీల సెంటిగ్రేడు వరకు తక్కువగా ఉండే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గడిచిన వారంరోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 20 డిగ్రీల నుండి కొన్నిచోట్ల 15, మరికొన్ని చోట్ల 10 డిగ్రీల సెల్సియస్ వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు పేర్కొంది.

**సిర్పూర్‌లో 7.4 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత:**

రాష్ట్రంలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రతల కుమరం భీం అసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ లో 7.4 డిగ్రీ సెల్సియస్ నమోదైంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో అత్యల్పంగా 10 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అత్యవసరమైతే తప్ప ఉదయం పూట ప్రయాణాలను తగ్గించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు.. నేడు సుప్రీంకోర్టులో విచారణ

- మొదటి పేజి తరువాయి

అసెంబ్లీ స్పీకర్‌కు అక్టోబర్ 31 వరకు సర్వోన్నత న్యాయస్థానం గడువు విధించిన విషయం తెలిసిందే. అయితే ఆ గడువు ముగియడంతో, మరో 8 వారాల సమయం కావాలని స్పీకర్ కార్యాలయం కోర్టును అభ్యర్థించింది. అసెంబ్లీ కార్యక్రమాలు, అంతర్జాతీయ సదస్సులు, విదేశీ పర్యటనల కారణంగా స్పీకర్ బిజీగా ఉన్నారని, అందుకే విచారణ పూర్తి చేయలేకపోయారని స్పీకర్ కార్యాలయం తన అభ్యర్థనలో పేర్కొంది. అయితే, స్పీకర్ ఉద్దేశపూర్వకంగానే విచారణలో జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఆ 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లన్నింటినీ కలిపి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ అంజారియాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారించనుంది. ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న దానం నాగేందర్, కడియం శ్రీహరి వంటి వారిని స్పీకర్ ఇంతవరకు విచారించలేదన్న అంశాన్ని బీఆర్ఎస్ ప్రస్తావించే అవకాశం ఉంది. ఈ నెల 24న సీజేఐ జస్టిస్ గవాయి పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఈ కేసుపై ఆయనే తుది నిర్ణయం తీసుకుంటారా? లేక మరో ధర్మాసనానికి బదిలీ చేస్తారా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# 20 న కొలువుదీరనున్న బిహార్ ప్రభుత్వం, హాజరుకానున్న మోదీ

మొదటి పేజీ తరువాయి

కేటాయిస్తారని తెలుస్తోంది. ఆ ప్రకారం బీజేపీకి 15 నుంచి 16, జేడీయూకు 14, చిరాగ్ పాశ్వాన్ ఎల్జేపీ (ఆర్వీ)కి 3, జితిన్ రామ్ మాంఝీ హెచ్ఏఎం(సెక్యులర్)కు ఒకటి, రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ ఆర్ఎల్ఎంకు ఒక మంత్రి పదవి దక్కే అవకాశం ఉంది. నితీష్ కుమార్ పేరును సీఎంగా ఎన్డీయే అధికారికంగా ప్రకటించాల్సి ఉండగా, ఆయనకు పాశ్వాన్, మాంఝీ మద్దతు ప్రకటించారు. ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22 వ తేదీతో ముగియనుంది.

# దిల్లీ పేలుడు ఘటన.. మరో వైద్యురాలు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

చేసి, ఆమెను అదుపు లోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆమె మొబైల్ ఫోన్, సిమ్ కార్డును స్వాధీనం చేసుకున్న పోలీసులు ఫోరెన్సిక్ పరీక్షలకు పంపారు. మొబైల్, సిమ్ కార్డు ద్వారా మరింత సమాచారం తెలిసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దాదాపు 200 మంది కాశ్మీర్ వైద్యుల పైన, దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లోని కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువున్న కశ్మీర్ విద్యార్థుల పైనా నిఘా పెట్టినట్లు అధికారులు తెలిపారు. మరో వైపు దిల్లీలో పేలుడుకు కారణమైన ఐ20 కారు నడిపిన వ్యక్తిని డాక్టర్ ఉమర్ నబీ అని భద్రతా ఏజెన్సీ సంస్థలు గుర్తించాయి. అలానే అతడితో సంబంధమున్న మరో ఐదుగురు వైద్యులను అదుపు లోకి తీసుకున్నారు. వారందరికీ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. దీంతో వారితో కలిసి చదువుకున్న, పని చేస్తున్న ఇతర వైద్యుల పైనా అధికారులు నిఘా పెట్టారు. ఉగ్ర కుట్రలో ఫరీదాబాద్ లోని అల్-ఫలా యూనివర్సిటీ సిబ్బంది పాత్ర ఉండడం, నిందితులకు సంబంధించిన మరో కారు కూడా అక్కడే లభ్యం కావడంతో క్యాంపస్ లో భద్రత కట్టుదిట్టం చేశారు. అంతే కాక క్యాంపస్ మొత్తాన్ని ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. శనివారం అక్కడే చదివిన మరో ఇద్దరినీ ఎన్ఐఏ అధికారులు అదుపు లోకి తీసుకున్నారు.

# చమురు కొనుగోలులో అక్టోబర్ నెలలో రెండో స్థానంలో భారత్

మొదటి పేజీ తరువాయి

ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం రష్యా నుంచి శిలాజాలు, ఇంధన కొనుగోళ్లలో చైనా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు వెల్లడించింది. రష్యా నుంచి 2.5 బిలియన్ యూరోల విలువ కలిగిన చమురును అక్టోబర్ నెలలో భారత్ కొనుగోలు చేసినట్లు సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ సంస్థ తాజాగా వెల్లడించింది. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు విషయంలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇక మొదటి స్థానంలో చైనా ఉన్నట్లు తెలిపింది. అయితే అక్టోబర్ 22న రష్యాలోని చమురు సంస్థలైన రోస్ నెఫ్ట్, లూక్ ఆయిల్ పై అమెరికా ఆంక్షలు విధించింది. చమురు వాణిజ్యం పై వచ్చిన లాభాలను రష్యా, ఉక్రెయిన్ పై యుద్ధానికి ఖర్చు చేస్తోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతంలో చాలాసార్లు ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో అక్టోబర్ 22 న ఈ ఆయిల్ సంస్థల పై అమెరికా ఆంక్షలు విధించింది. అయితే అమెరికా ఆంక్షలతో భారత్ లోని ఆయిల్ రిఫైనరీ సంస్థలైన రిలయన్స్, హెచ్పీసీఎల్- మిట్టల్, మంగళురు రిఫైనరీ, పెట్రో కెమికల్స్ లిమిటెడ్ తమ కొనుగోళ్లను నిలిపివేశాయి. మరోవైపు రష్యా అక్టోబర్ లో భారత్ కు 60 మిలియన్ బారెల్స్ క్రూడ్ ఆయిల్ ను ఎగుమతి చేసింది. కేవలం రోస్ నెఫ్ట్, లూక్ ఆయిల్ సంస్థల నుంచే దాదాపు 45 మిలియన్ బారెల్స్ ముడి చమురు ఎగుమతి అయినట్లు సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ సంస్థ తెలిపింది. గతంలో మిడిల్ ఈస్ట్ దేశాల పై ఆధార పడిన భారత్.. 2022 ఉక్రెయిన్- రష్యా యుద్ధం ప్రారంభం నుంచి రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది. ఇదే క్రమంలో రష్యా ముడి చమురు పై డిస్కౌంట్లు పెట్టడంతో భారత్ లాంటి అనేక దేశాలు రష్యాతో వాణిజ్యం పెంచుకున్నాయి. దాంతో రష్యా నుంచి భారత్ ముడి చమురు కొనుగోలు 1 శాతం నుంచి కొద్దికాలంలోనే దాదాపు 40 శాతానికి పెరిగింది. సెప్టెంబర్ లో 3.6 బిలియన్ యూరోల చమురును భారత్ దిగుమతి చేసుకుంది.

# సామాజిక మాధ్యమాలలో వ్యక్తిత్వ హననం దురదృష్టకరం

మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగం కల్పించిన వెసులుబాటు వల్లే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళగిరిలో ఏపీ హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..‘ప్రజాస్వామ్యం గాడి తప్పినప్పుడు న్యాయ వ్యవస్థ దానిని సరిదిద్దుతోంది. మీడియా రంగంలో ఇటీవల చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. సోషల్ మీడియాలో అందరూ రచయితలే, అందరూ సంపాదకులే. అయితే, సామాజిక మాధ్యమాలను వ్యక్తిత్వ హననానికి ఉపయోగించడం దురదృష్టకరం. ఆర్థిక సంస్కరణలు దేశ దిశనే మార్చేశాయి. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న మనం ఇప్పుడు నాలుగో స్థానానికి చేరుకున్నాం. వచ్చే ఏడాది మూడో స్థానానికి, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది లక్ష్యం’ అని చంద్రబాబు పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికలపై నేడు తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం.. బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ

- మొదటి పేజి తరువాయి

లో దీనిపై చర్చించి ఒక స్పష్టత ఇవ్వనున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు, సుప్రీంకోర్టు రెండూ పక్కనపెట్టడంతో ఎన్నికల ప్రక్రియలో ప్రతిష్ఠంభన ఏర్పడింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించరాదన్న సుప్రీంకోర్టు నిబంధనను ఈ జీవో ఉల్లంఘిస్తోందని న్యాయస్థానాలు స్పష్టం చేశాయి. దీంతో ప్రస్తుతం అమల్లో ఉన్న 27 శాతం బీసీ రిజర్వేషన్లతో 50 శాతం పరిమితికి లోబడే ఎన్నికలు నిర్వహించాలని కోర్టులు సూచించాయి. అయితే, 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు జరపాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీసీ వర్గాలను సంతృప్తిపరిచేందుకు, ఎన్నికల్లో పార్టీ తరపున 42 శాతం టికెట్లను బీసీలకే కేటాయించాలనే ప్రతిపాదనను కాంగ్రెస్ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల తర్వాత కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి ఇదివరకే ప్రకటించారు. మరోవైపు ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరిగితే స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ పరిణామాల నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు, రాజకీయ హామీలు, పరిపాలనాపరమైన అవసరాలను బేరీజు వేసుకుని కేబినెట్ తుది నిర్ణయం తీసుకోనుంది. ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పంచాయతీరాజ్ శాఖను ఆదేశించారు.

# హలో మాదిగ... చలో డిల్లీ



**నవంబర్ 16 (సీ కే న్యూస్) చేగుంట**:చలోడిల్లీ కి బయలుదేరిన చేగుంట మండల్ ఎమ్మార్పీఎస్ నాయకులు. కొలుపుల రామస్వామి మాదిగ. ఎమ్మార్పీఎస్, చేగుంట మండల అద్యక్షులు మాట్లడుతు సూప్రిం కొర్ట్ జర్జ్ సిజెఐ గవయి గారి మీద జరిగిన దడి జరిగి 39 రోజులు గాడుస్తున్న ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తిస్కొక పొవడం దేనికి నిదర్శనం దళితుల పట్ల ఎంతటి సామజిక గౌరవం ప్రేమ ఉందో తేలుస్తుంది సిజెఐ గవయి న్యాయం జరగాలని నిరసనగా డిల్లీ జంతర్ మంతర్ వధ దళిత అత్మగౌరవ ప్రదర్షనలొ పాల్గొనడం జరుగుతుంది వేంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి కెసు ఫైల్ చేసి కటినమైన చార్యలు తిస్కోవలని డిమాండ్ చేస్తున్నం...ఇందులో
పాల్గోన్నవరు ప్రతిగల రాంచేంద్రం మాదిగ. డా"బీఅర్ అంబెడ్కర్ మెదక్ జిల్లా అద్యక్షులు. కొలుపుల రామస్వామి మాదిగ.
ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అద్యక్షులు
తొంట దూర్గపతి మాదిగ. పూక్తిగల జానర్దన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## అలిగే జీవన్ ను సన్మానించిన అంబేద్కర్ మనుమడు భీంరావు యశ్వంత్ అంబేద్కర్ RPI జాతీయ అధ్యక్షులు.







**నవంబర్ 16 (సి కె న్యూస్) నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**
సంగారెడ్డి జిల్లా : సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో (%ా×%) రిపబ్లికన్ పార్టీ అప్ ఇండియా రాష్ట్ర సమావేశానికి పార్టీ జాతీయ అధ్యక్షులు భీంరావు యశ్వంత్ అంబేద్కర్ హాజరైనారు. ఈ సందర్భంగా అలిగే జీవన్ సామాజిక చైతన్య యాత్ర చేపట్టినందుకు అభినందనలు తెలుపుతూ శాలువా తో సన్మానించి, ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేయాలనీ, రాబోయే రోజుల్లో బహుజనులకు రాజ్యాధికారం రాబోతుందని, తెలంగాణ లో కాంగ్రెస్, బీఆరెస్, బీజేపీ లు ఒక్కటై బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ పేదలకు అన్యాయం చేస్తున్నాయని భావితరాలకు న్యాయం జరగాలంటే బహుజనులు అందరు ఒక్కటీ కావాలని అన్నారు. జనవరి 3 హైదరాబాద్ లో భారీ బహిరంగ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఇంచార్జి మేజర్ చంద్రకాంత్, రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వధువు వరుణ్ణి ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**నవంబర్ 16 (సీ కే న్యూస్) చేగుంట**:చేగుంట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు
కాశబోయిన శ్రీనివాస్, కుమార్తె వివాహానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రీనివాస్ రెడ్డి, వధువు వరుణ్ణి ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేగుంట మండల్ అధ్యక్షులు వడ్ల నవీన్, ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్, మండల్ జనరల్ సెక్రెటరీ ఎండి ముజామిల్,
కొండి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ భాస్కర్, ఓబిసి సెల్ ఆంజనేయులు, యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, కిసాన్ సెల్ చౌదరి శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూర్ర ఆగం, మద్దెల సామి, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు,

# ధర్మసాగర్ రిజర్వాయర్లో ఉచిత చేప పిల్లలు పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**సి కె న్యూస్ నవంబర్ 16 ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ స్థానిక రిజర్వాయర్ లో చేప పిల్లల విడుదల కార్యక్రమానికి మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆదివారం ముఖ్య అతిథిగా పాల్గొని విడుదల చేశారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రిజర్వాయర్ లో 12లక్షల 50వేల చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వార్డు మెంబర్ స్థాయి నుండి మంత్రి వరకు ఎదిగిన నాయకుడు మంత్రి వాకిటి శ్రీహరి అని మత్స్యకారుల సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన మంత్రి అని మత్స్యకారుల సమస్యలు తెలిసినవాడని అన్నారు. ధర్మసాగర్ రిజర్వాయర్ కు నాలుగు వైపుల నాలుగు కాలువలు ఉన్నాయనీ ఆ కాలువల ద్వారా చేపలు బయటకు వెళ్లి మత్స్యకారులు నష్టపోతున్నారనీ అన్నారు. కావున కాలువల వద్ద తూముల వద్ద ఐరన్ ఫెన్సింగ్ జాలి ఏర్పాటు చేయాలనీ చేపల పిల్లల పంపిణి కార్యక్రమాన్ని ఆగస్టు చివరి నాటికి ప్రారంభించే విధంగా మంత్రి గారు దృష్టి పెట్టాలనీ అన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాలలో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్రంలో 8మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా ముందుకువెళ్తున్నాం అని చేపలతో పాటు త్వరలోనే



రొయ్యల పెంపకాన్ని కూడా చేపడతామని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో చేపల పిల్లల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చెరువులు రిజర్వాయర్ల తూములు కాలువల వద్ద జాలిలు ఏర్పాటు చేస్తాం అని మత్స్య సహకార సొసైటీ సభ్యులకు ఉచిత ఇన్సూరెన్స్ వర్తింపు చేస్తాము అని మొదటి సారి రాష్ట్రంలో 123కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత చేప పిల్లల పంపిణి ప్రారంభించామని చేపల సైజ్ లో కౌంటింగ్ లో అస్సలు కాంప్రమైజ్ అవ్వొద్దనీ ప్రతి ఏటా 20 శాతం చేపలు ఉత్పత్తి పెంచే విధంగా కృషి చేస్తాను అని చేపల పంపిణీలో అవకతవకలు జరిగిన చేపలు దొంగతనం చేసిన కఠిన చర్యలు తప్పవు అని మత్స్యకారులు మత్స్య సంపదను పెంచి ఆర్థికంగా పరిపుష్టి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ సాయి కుమార్ ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ఫిషరీస్ కార్పొరేషన్ కమిషనర్ నిఖిల జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఇతర ఫిషరీస్ శాఖ అధికారులు, మత్స్య సహకార సంఘాల సభ్యులు, ముదిరాజ్, గంగపుత్ర కులస్తులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుపాడు గ్రామంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ జూలూరుపాడు ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 16,**జూలూరుపాడు మండలం అన్నారుపాడు గ్రామానికి చెందిన డాక్టర్ రమేష్ జనరల్ సర్జన్ వారి కుటుంబ సమేతంగా అన్నార్పాడు గ్రామంలో మహా పడిపూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాల నలుమూలల నుంచి అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు భారీగా తరలివచ్చారు రాత్రి 7 గంటలకు అయ్యప్ప స్వామి ప్రత్యేక అభిషేకాలు అనంతరం 18 మెట్లంబడి పడి వెలిగించిన అనంతరం భజన కార్యక్రమాలు అయ్యప్ప స్వాములకు గ్రామ భక్తులకు సద్ది కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమాన్ని అన్నారపాడు గ్రామంలో ఏర్పాటు చేయటం చాలా సంతోషకరంగా ఉందని గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు



తెలియజేసుకున్నారు అంతేకాకుండా గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గ్రామస్తులు అన్నారు ఈ కార్యక్రమంలో మాన్సింగ్, మాజీ సర్పంచ్ బానోతు పద్మ, టీచర్ హనుమ, రవి దంపతులు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎస్ కె టీ గ్రూప్స్ వారి కార్తీక మాస వన సమారాధన...



**లక్కీ డ్రా నిర్వహించిన ఎస్ కె టి గ్రూప్స్..**
**బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి ఎమ్మెల్యే కూనంనేని...**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 16,**కొత్తగూడెం భద్రాచలం మణుగూరులలో జరుగుతున్న కార్తీక మాస వనసమారాధన కార్యక్రమం లో భాగంగా ఎస్ కె టీ గ్రూప్స్ వారి ఎస్ కె టీ కనస్ట్రక్షన్స్ , ఎస్ కె టీ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కి హాజరైన మహిళలకు లక్కీ డ్రా నిర్వహించారు. లక్కీ డ్రా లో విజేతలైన మహిళలకు మొదటి బహుమతిగా 30 గ్రాముల వెండి, రెండవ బహుమతిగా 20 గ్రాముల వెండి, మూడోవ బహుమతిగా 10 గ్రాముల వెండి బహుకరించారు. ఈ కార్యక్రమం లో హాజరైన మహిళలందరికీ బ్యాగులు అందజేశారు. కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం లో జరుగుతున్న ఆర్య వైశ్య, కమ్మ, మున్నూరుకాపు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాల్లో ఎస్ కె టి గ్రూప్స్ వారు ఈ లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలందిరిని ఉతేజపరిచారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు విచ్చేసి లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్య వైశ్య ప్రముఖులు ఎస్ కె టీ గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వర రావు, దోసపాటి రాము, దోసపాటి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## 374 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాల అందజేత...

- **నిజాయితీ, క్రమ శిక్షణ, నిబద్ధత తో పని చేయాలని సూచన...**
- **సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్,**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), నవంబర్ 16,** కొత్తగూడెం క్లబ్ నందు జరిగిన మెగా జాబ్ మేళ కార్యక్రమం లో సింగరేణి సంస్థలో పనిచేస్తూ మెడికల్ ఇన్వ్యాలిడేట్ అయిన సింగరేణి మాజీ ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియమకాలలో భాగముగా 374 మంది అభ్యర్థులకు కారుణ్యనియామక పత్రాలను అందజేశారు. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, లు ముఖ్య అతిథిలుగా హాజరై అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భముగా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగరేణిలో 2,165 ప్రత్యక్ష ఉద్యోగాలు భర్తీ చేసి రాష్ట్ర ముఖ్య మంత్రి , ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. అని అదే విధంగా, మరొక 374 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేస్తున్నాం అని, సంస్థలో చేరే సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. సింగరేణి ఉద్యోగుల కోసం 1.25 కోట్ల ఉచిత ప్రమాద బీమా పథకం అమలు చేసి, ఇప్ప టికే 34 మందికి దాదాపు 30 కోట్ల బీమా సొమ్ము చెల్లించి వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించటం జరినది అని, కారుణ్య నియామకాల్లో వారసుల గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచి, దాదాపు 200 మంది కుటుంబాలకు లబ్ధి చేకూరినది అని తెలిపారు. కొత్తగూడెం శాశన సభ్యులు కునంనేని సాంబ శివ రావు మాట్లాడుతూ136 సంవత్సరాల సుధీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ లో ఉద్యోగం రావటం చాలా సంతోషం అని, అలాంటి క్రమం తప్పకుండా పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.

ఈ కార్యక్రముంలో కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివ రావు సంస్థ ఛైర్మన్ %ఔ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్( ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కే వెంకటేశ్వర్లు, డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, ఐఏఎస్, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ , భద్రాద్రి జిల్లా ఎస్పి రోహిత్ రాజ్,గుర్తింపు సంఘం ఏఐటియూసి ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య , ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.శాలేమ్ రాజు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ఔ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) (ఈఈ సెల్), ఆర్సి ఏజేఎం మురళీధర్, ఇతర అధికారులు రాజకీయ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు



## పెళ్లి వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన.

**ఎమ్మెల్యే కుంభం, మాజీ జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి.**



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సామరామిరెడ్డి కుమారుడు సూర్యప్రకాశ్ రెడ్డి వివాహము చిట్యాల మండల కేంద్రంలో బి.ఎన్.రెడ్డి1 ఫంక్షన్ హాలులో నిర్వహించినారు.
ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు వలిగొండ మండల నాయకులు నూతి రమేష్ భారత రాజు నరసింహ గరిసె రవి పాశం సత్తిరెడ్డి బత్తిని సహదేవు యుగేందర్ రెడ్డి తుమ్మల శ్రీనివాస్ తుమ్మల సంతోష్ పలుసం సతీష్ గౌడ్ బెలిదే నాగేశ్వర్ బత్తిని లింగయ్య గౌడ్ బద్దం సంజీవరెడ్డి కాసుల వెంకన్న మహమ్మద్ రావుఫ్ పాలకూర్ల వెంకటేశం కొండూరు భాస్కర్ కొండూరు సాయి పులిపలుపుల రాములు గౌడ్ ఏర్పుల వెంకటేశం కాడిగళ్ళ రవి గాడి గళ్ళ లింగయ్య కట్ట సత్తయ్య మీసాల ముత్యాలు చిట్టేడి జనార్దన్ రెడ్డి చిలుముల సత్తిరెడ్డి బత్తిని పాండు మరియు మండలం పరిధిలోని సామరామిరెడ్డి అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

## సీతంపేట రెవెన్యూ సహాయకులకు నివాళులర్పించిన ... తాసిల్దార్ బాబ్జి ప్రసాద్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :చింతకాని మండలం పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన రెవెన్యూ సహాయకులు షేక్ మీరా సాహెబ్ నివాళులర్పించిన తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో గత 30 సంవత్సరాల నుంచి అనేక రెవెన్యూ సేవలు అందించారని అన్నారు... ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఏకవీర , సీతంపేట జిపిఓ షేక్ లాల్ జాన్ పాషా పాల్గొన్నారు....

# కొత్తగూడెం మెగా జాబ్ మేళా సక్సెస్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),నవంబర్ 16,** కార్పొరేట్ సామాజిక బాధ్యతలు భాగంగా నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా ను కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం కొత్తగూడెం బస్టాండ్ దగ్గర గల కొత్తగూడెం క్లబ్ ఫంక్షన్ హాల్ మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, విశిష్ట అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ఐఏఎస్, కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు, సింగరేణి డైరెక్టర్ లు ఎల్. వి సూర్య నారాయణ, కే.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు, జీఎం (పర్సనల్)లు జీ.వి కిరణ్ కుమార్, ఎజెఎం మురళీధర్ రావు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలను వెలిగించి అనంతరం ముఖ్య అతిథులు విశిష్ట అతిథులు చేతులు మీదుగా సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెం లో ఆదివారం నవంబర్ 16వ తేదీన నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాము లో ఉన్న కంపెనీ హెచ్ ఆర్ స్టాల్స్ ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళా ను ఇంత ఘనంగా నిర్వహించుటకు సహకరించిన సింగరేణి సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మరీ ముఖ్యంగా ఈ జాబ్ మేళా నిర్వహణకు సహకరించిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే నిరుద్యోగ యువత కలల సాకారమే మా ప్రభుత్వ లక్ష్యం అని యువతకు ఉపాధి చూపించడం కోసం జాబ్ మేళాల నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగాల అవకాశాలను కల్పించడం కొరకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల కనుగుణంగా ప్రభుత్వ సంస్థ సింగరేణి సహకారం తో యువతకి ఉపాధి కల్పించేందు కు సత్తుపల్లి లో నిర్వహించిన ఈ జాబ్ మేళా కోసం హైదరాబాదు నుంచి 90 ప్రైవేట్ సంస్థలని ఇక్కడికి రప్పించిన సింగరేణి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నేటి ఆధునిక కాలంలో యువత ప్రపంచంలో ఏ మూలన ఉద్యోగ అవకాశాలు ఉన్నా సరే వాటిని అందిపుచ్చుకోవాలని, కేవలం స్థానికం గానే ఉపాధి కోసం ప్రయత్నిస్తే అవకాశాలు తక్కువగా ఉంటాయని వారు పేర్కొన్నారు. సింగరేణి సహకారంతో రానున్న రోజుల్లో నగరంలో పలు కీలక మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు .ప్రతి నిరుద్యోగి కూడా తమకు వచ్చిన అవకాశం వినియోగించుకుంటూ అంచెలంచెలుగా ఎదగాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అభిలాషించారు .
సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, మాట్లాడుతూ ఇంత చక్కగా ఆర్గనైజ్ చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి వారికీ బృందానికి అభినందనలు తెలియజేశారు అలాగే నిరుద్యోగ యువత ఈ యొక్క అవకాశాలను సద్వినియోగ పరచుకొని వారి యొక్క కుటుంబాలకు ఆర్థిక లబ్ధిని చేకూర్చుకునే విధంగా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నేతృత్వంలో యువత ఉద్యోగ నియామకాల తో పాటు రాజీవ్ యువ వికాసం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా నైపుణ్యాల ను పెంపొందిస్తూ, ఉపాధి కల్పనకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.విశిష్ట అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ , కొత్తగూడెం జిల్లా ఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ లు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఉద్యోగం తప్పనిసరిగా ఉండాలని మేము కూడా మధ్యతరగతి కుటుంబాల నుంచి చదువుకొని ఇప్పుడు ఉన్నత శిఖరాలను అవరోధించామని అలాగే మీరు కూడా చిన్న ఉద్యోగాలను చేరిన అందులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నామని హాజరైన నిరుద్యోగ యువతీ యువకులకు తెలియజేశారు . సింగరేణి సంస్థ డైరెక్టర్ లు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నిర్వహణను సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం దిశ నిర్దేశాలతో ఈ కార్యక్రమం ను ఇంత చక్కగా నిర్వహించుకుంటున్నామని అన్నారు.ఈ జాబ్ మేళా నిర్వాహన కు ముఖ్య కారణం ఉద్యోగం లేని యువతకు సమాజంలో చిన్న చూపు ఉంటుందని, దాన్ని దూరం చేసి వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు జాబ్ మేళా లను ఏర్పాటు చేసినట్లు వివరించారు . కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నిర్వాహణ కు ముఖ్య కారణం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరిక మేరకు వారు అడిగిన వెంటనే కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా కేటాయించిన నిధులతో ఈ జాబ్ మేళా ను నిర్వహిస్తున్నామని ఈ జాబ్ మేళా వలన అనేక కుటుంబాలకు ఆర్థికలాబ్ది చేకూరుతుందని మరి ముఖ్యంగా ఈ జాబ్ మేళాలో ఎటువంటి ప్రీవియస్ ఎక్స్పీరియన్స్ తో పని లేకుండా అందరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నామని అలాగే నిరుద్యోగ యువతకు వారి ఆసక్తిని బట్టి వివిధ స్థానిక సుదూర ప్రాంతాలలో కూడా ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరిగిందని అన్నారు. మొత్తం 8,500 మంది 90 కంపెనీ ల కొరకు ఆన్లైన్ ఆఫ్ లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా నిరుద్యోగ యువత చేసుకోగా అందులో 2,915 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి ముఖ్య అతిథులు, విశిష్టాధితులు నియామక పత్రాలు అందజేశారు . హైదరాబాద్ కంపెనీలను కొత్తగూడెం కి తీసుకువచ్చి తమ పిల్లలకి ఉద్యోగ అవకాశాలు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి యాజమాన్యానికి స్థానికులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జీవి.కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు,ఇతర సంబంధిత కార్పొరేట్ కొత్తగూడెం ఏరియా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి.

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 16,** జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు %-% భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు. కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు %-% భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు. ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## వనభోజన కార్యక్రమంలో మధిర నియోజకవర్గ

**కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ వెర్పుల అనిల్.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**వనభోజన కార్యక్రమంలో కుటుంబ సమేతంగా బంధుమిత్రులు కలిసి పాల్గొన్న మధిర నియోజకవర్గ
కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ వెర్పుల అనిల్ కుమార్ జగన్నాధపురం - పందిళ్ళపల్లి గంగిరెడ్డి గారి మామిడి తోటలో వన భోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, స్నేహితులు, కుటుంబ సభ్యులతో, పిల్లల ఆటలతో..అందరితో కలిసి ప్రేమను పంచుకుంటూ. వన భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.


## పుట్టు వెంట్రుకలు కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**జగన్నాధపురం గ్రామం లో..జిడుగు గోపి -నాగ మల్లేశ్వరి. దంపతుల కుమారుడు.సాయి వెంకటరమణ. కుమార్తె.చైత్ర.. పుట్టు వెంట్రుకల కార్యక్రమాన్నికి హాజరై చిన్నాలని ఆశీర్వదించారు.
ఈ కార్యక్రమానికి. చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరువురి వెంకటేశ్వర్లు. గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు. తన్నీరు పుల్లయ్య. మండె పూడి కిషన్ రావు. తాళ్లూరి రమేష్. వజ్రాల వెంకటేశ్వర్లు. చిర్ర వెంకయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో శ్రీరామలింగేశ్వర స్వామి చతుర్ద వార్షికోత్సవ వేడుకలు.

- **భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి గుడి కమిటీ సభ్యులు.**




**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రము అయినా శ్రీ రామలింగేశ్వర స్వామి చతుర్దశి వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించిందని 17 తారీకు ఎనిమిది గంటలకు పరివార దేవతలకుపంచామృత అభిషేకములు 10. 30 నిమిషాలకు విష్ణు ఆదిత్య దుర్గాహితులకు మహా రుద్ర హోమములు అంగరంగ వైభవంగా జరుపబడును అని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని ఆశీస్సులతో పాటు తీర్థప్రసాదములు తీసుకోవాలని భక్తులను కోరినారు. ఈ వార్షికోత్సవం వేడుకలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొనాలని దేవస్థాన కమిటీ చైర్మన్ సోలిపురం శ్రీకాంత్ రెడ్డి వైస్ చైర్మన్ పగడాల అశోక్ ప్రధాన కార్యదర్శి బొల్లపల్లి ఇంద్రసేనారెడ్డి భక్తులకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసినారు.

# జగన్నాధపురం మాల కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఘనంగా వనభోజన కార్యక్రమం..

**వన మహొత్సవంలో.. జైభీమ్.. జైభీమ్ ఆట పాటలతో సందడి చేసిన బంధుమిత్రులు...**




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని జగన్నాధపురం -పందిళ్ళపల్లి గంగిరెడ్డి గారి మామిడి తోటలో ఆదివారం కార్తీక మాసం సందర్భంగా మాల కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఘనంగా వనభోజ కార్యక్రమాని నిర్వహించుకోవడం జరిగింది. ఉదయం 10 గంటలకు జగన్నాధపురం లోని అంబేద్కర్ విగ్రహం నుంచి భారీగా ర్యాలీతో, ఆడపడుచులు బంధుమిత్రులు స్నేహితులతో, ఆనంద ఉత్సాహంతో, యువకులు టపాసులు కాల్చుకుంటూ.. మామిడి తోటలోకి వెళ్లి అహ్లాదకరమైన వాతావరణం లో భోజనం ఏర్పాట్లు చేసుకొని అందరితో ప్రేమను పంచుకుంటూ కలిసి సందడి సందడి చేసి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకొని వన మహొత్సవ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో ... జగనాధపురం మాల కమిటీ సంఘస్తులు, బంధుమిత్రులు స్నేహితులు, తదితరులు హాజరై పాల్గొన్నారు.


# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అధ్యయ నోస్తవా సహిత 28వ వార్షికోత్సవం బ్రహ్మోత్సవాలు.

**సి.కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 15.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అధ్యయనోత్సవ సహిత 28వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుననీ దేవస్థాన కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలియజేసినారు.
అభివృద్ధి ప్రదాత పైళ్ల మల్లారెడ్డి సాధన యుఎస్ఏ వారి సహకారంతో మరి కుటుంబ సభ్యుల సమక్షంలో వైభవంగా నిర్వహించెదరని అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు మండల ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదములు తీసుకోవాలని కోరినారు.




# మొసళ్ల కలకలం భయంలో వడియారం గ్రామస్తులు

**నవంబర్ 16 (సి కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలం వడియారం గ్రామ చెరువులో మొసళ్లు కలకలం సంచారిస్తు న్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో, వరదనీటితో పాటు రెండు మొసళ్లు చేరువు లో వచ్చి చేరాయి అని గ్రామస్తులు అన్నారు. ప్రతిరోజూ చెరువు మీదిగా వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు భయాందోళన చెందుతున్నారు. ఉదయం, సాయంత్రం పొలాలకు వెళ్లేటప్పుడు ఆ రెండు మొసళ్లు కన్పిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి మొసళ్లను వెంటనే పట్టుకోవాలని గ్రామసులు కోరారు,



## హాస్టల్ విద్యార్థులతో వనభోజనాలు కార్యక్రమంలో పాల్గొన్న బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహం నాగులవంచలో విద్యార్థులతో కలిసి వన భోజనం ( పిక్నిక్) కార్యక్రమం స్థానిక మామిడి తోటలో వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు ఘనంగా నిర్వహించారు
ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వసతి గృహ విద్యార్థులకు వనభోజన ( పిక్నిక్) కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర కమిషనర్ మరియు జిల్లా అధికారి శ్రీమతి గుడి కందుల జ్యోతి గారి ఆదేశముల మేరకు విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో పిక్నిక్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు కబడ్డీ, కోకో రన్నింగ్ లాంగ్ జంప్ వక్తృత్వ పోటీలు పాటల పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు ప్రధానం వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు అందించినారు విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని తద్వారా స్నేహభావం సోదర భావం పెంపొందుతున్నాయని పెంపొందుతుందని తెలియజేశారు అదేవిధంగా ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి వసతి సౌకర్యాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు
ఈ కార్యక్రమంలో వసతి గృహ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ట్యూటర్స్ కృష్ణ నాగేశ్వరరావు సిబ్బంది దిలీప్ మహేందర్ కార్తీక్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఎన్నిక

## గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జి ఎల్ యస్-జె ఏ సి ) నూతనజాక్ ఏర్పాటు



**సి కె న్యూస్ ప్రతినిధి:** కొత్తగూడెం జిల్లా కేంద్రం లో సిఈఆర్ క్లబ్ లో జరిగిన లంబాడి గిరిజన సంఘాల జేఏసీ సమావేశంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.జాక్ చైర్మన్ గా ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ను లంబాడి సంఘాలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అనంతరం జాక్ చైర్మన్ మాట్లాడుతూ జీఓ .3 స్థానంలో కొత్త జిఓ సాధన కోసం,విద్యా ఉద్యోగ రాజకీయ జిల్లా గిరిజన జనాభా ప్రతిపాదికన గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించాలని ,గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలనీ,జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం,సేవాలాల్ మందిర నిర్మాణానికి మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని,గిరిజన చట్టాలైన పెసా,1/70,2006 అటవీ హక్కు చట్టం పగడ్బందీగా అమలుచేయాలని,భద్రాచలం ఆలయ కమిటీ చైర్మన్, గిరిజనులకు కేటాయించాలని ,పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయం చైర్మన్ స్థానిక గిరిజనులకు కేటాయించాలనీ జిల్లాలోని షెడ్యూల్ ప్రాంతాల్లో జడ్ పి టి సి జడ్పీ చైర్మన్ గిరిజన అభ్యర్థితో భర్తీ చేయాలనే ఉద్దేశంతో గిరిజన లంబాడి సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ పని చేస్తుందని పిలుపునిచ్చారు. జేఏసీ చైర్మన్ గా ఎన్నుకున్నందుకు గిరిజన సంఘాల నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు న్యాయవాది ఎల్ హెచ్ పి యస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్,టి టి యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు డి.సురేష్ నాయక్, భారతీయ గోర్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు, దుర్గా ప్రసాద్, బోడ లాలు నాయక్, భట్టు జుంకీలాల్,జి వి యస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మూడ్ బాలాజీ నాయక్, ల. వెంకటేశ్వర్లు, లావూరి శ్రీనివాస్ భద్రంగి నాయక్, మోహన్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి రాథోడ్, ఎల్ హెచ్ పి యస్ జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, న్యాయవాది ఎల్.రమేష్, పూర్ణ చందర్ నాయక్,బి ఎస్ ఎన్ ఎల్ అసోసియేషన్ సక్రు,టిజిటిటీఎఫ్ శంకర్ నాయక్,కిషన్.మాలు,పండిత్ పరిషత్ యూనియన్ రాంసింగ్,టీపీటీఎఫ్ హరిలాల్,

గోర్ సిక్వాడీ శ్రీను,గోర్ సేన నాగేశ్వరరావు,టి తేవా హతీరామ్,సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శీను నాయక్ ,శీను నాయక్, సేవలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్, ఎల్.వెంకటేష్,బి. నాగరాజు నాయక్, మహిళా నాయకురాలు నందిని బాయి, గోర్ సీక్ వాడి నాయకులు బొజ్జ నాయక్, శ్రీను నాయక్, వీరన్న నాయక్ , సేవ్య నాయక్, రవి భాస్కర్,మోతీలాల్ ,లచ్చు,హరి నాయక్ తదితరు నాయకులు పాల్గొన్నారు

## లింగరాజుపెల్లి ప్రజల మంచినీటి సమస్య తీర్చుటకు బోరు వేయించిన విరాళాదాత ఎలిమినేటీ జంగారెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు నవంబర్ 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల లింగరాజుపల్లి గ్రామంలో %ూజీ=% ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో లింగరాజుపల్లి గ్రామ ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది ఉన్నదని టిఆర్ఎస్ గ్రామ శాఖ సమక్షంలో ఎలిమినేట్ జంగారెడ్డిని కలవగా గ్రామ ప్రజల కోసం బోరు వేసి గ్రామంలో నీటి సమస్య తీర్చాలని గ్రామ పెద్దలు అడగగానే స్పందించిన సేవా దృక్పథం అభివృద్ధి సేవ ప్రదాత ఎలిమినేటి జంగారెడ్డి. గ్రామంలో బోరు వేయించడం జరిగింది ఇట్టి బోరు 100% సక్సెస్ కావడంతో గ్రామ ప్రజలు సంతోష%శీ% వ్యక్తపరిచినారు ఎలిమినేట్ జంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు గ్రామ ప్రజలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు మరియు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొని ఎలిమినేటి జంగారెడ్డి నీ శాలువాతో ఘనంగా సన్మానించినారు.ఀ

## ఎస్ కె టీ గ్రూప్స్ వారి కార్తీక మాస వన సమారాధన

- లక్కీడ్రా నిర్వహించిన ఎస్ కె టి గ్రూప్స్...
- బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి ఎమ్మెల్యే కూనంనేని...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 16,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం భద్రాచలం మణుగూరులలో జరుగుతున్న కార్తీక మాస వనసమారాధన కార్యక్రమం లో భాగంగా ఎస్ కె టీ గ్రూప్స్ వారి ఎస్ కె టీ కనస్ట్రక్షన్స్ , ఎస్ కె టీ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కి హాజరైన మహిళలకు లక్కీ డ్రా నిర్వహించారు. లక్కీ డ్రా లో విజేతలైన మహిళలకు మొదటి బహుమతిగా 30 గ్రాముల వెండి, రెండవ బహుమతిగా 20 గ్రాముల వెండి, మూడోవ బహుమతిగా 10 గ్రాముల వెండి బహుకరించారు. ఈ కార్యక్రమం లో హాజరైన మహిళలందరికీ బ్యాగులు అందజేశారు. కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం లో జరుగుతున్న ఆర్య వైశ్య, కమ్మ, మున్నూరుకాపు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాల్లో ఎస్ కె టి గ్రూప్స్ వారు ఈ లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలందిరిని ఉతేజపరిచారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు విచ్చేసి లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్య వైశ్య ప్రముఖులు ఎస్ కె టీ గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వర రావు, దోసపాటి రాము, దోసపాటి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## నేడు మధిర కు రానున్నజాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత.

ఖమ్మం జిల్లాలో మొదటిరోజు పర్యటించనున్నకల్వకుంట్ల కవిత

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

రాత్రి శాతవాహన ట్రైన్ కి మధిరకి రానున్న జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత స్థానికంగా ఉన్న న్యాయవాది ప్రైవేట్ విశ్రాంతి భవనంలో రాత్రి బస చేయనున్న కవిత

నేడు ఉదయం జమలాపురం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్న కల్వకుంట్ల కవిత




## పాటూర్ ప్రవేట్ పరిశ్రమ రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి షేక్ హైమద్

**నవంబర్ 16 (సి కే న్యూస్) చేగుంట :**చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో నకిలీ విత్తనాలతో పంట నష్టపోయిన రైతుల పంట పొలాలను మానవ హక్కుల వేదిక నేతలు షేక్ అహ్మద్, దిలీప్ రోహిత్,సిరిల బృందం పంట పొలాలను పరిశీలించారు.

నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న కంపెనీల పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి షేక్ అహ్మద్ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా షేక్ అహ్మద్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో విత్తన కంపెనీలు ఒక మాఫియాగా మారి రైతులను బాహాటంగా మోసం చేస్తున్న ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. మేల్, ఫీమేల్ వరి విత్తనాలు ఉచితంగా సరఫరా చేసి రైతులను కొన్ని కంపెనీలు మోసం చేస్తున్నాయన్నారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న కంపెనీలపై ఇప్పటికైనా కేసులు నమోదు చేసి పంట నష్టపోయినరైతులకు ఎకరాకు రూ. 80 వేల నష్టపరిహారం చెల్లించాలనిల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ మేకల పరమేష్, పంట నష్టపోయిన రైతులు శ్రీనివాస్, మోహన్ లక్ష్మి, శివయ్య, తదితరులు పాల్గొన్నారు,

## రంగరంగ వైభవంగా శ్రీ దక్ష ప్రజాపతి మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కుమ్మరుల భోజన వన మహోత్సవం



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం నగరం ఎమ్ వెంకటాయపాలెం సమీపంలోని దరిపల్లి అనంతరాములు గారి మామిడి తోటలో ఖమ్మం జిల్లా కుమ్మరుల కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆనందోత్సాహాలతో నిర్వహించుకున్నరు.

ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల కుల బంధువులు దక్ష ప్రజాపతి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వారు నిర్వహించిన కార్తీక సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆనందోత్సాహాలతో ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వనభోజన కమిటీ అధ్యక్షులు దరిపల్లి కిరణ్ , ఉపాధ్యక్షులు మొగిలిచర్ల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ళ వెంకటరమణ, శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ బాధ్యులు ప్రోగ్రాం ఆర్గనైజర్ కానుగుల రాధాకృష్ణ ,నాంపల్లి పాపారావు ఇలాసాగరపు ప్రసాద్, కొలిచలం చిరంజీవి కొత్తపల్లి సర్వయ్య, దరిపల్లి భాస్కర్, రాచర్ల రాజు, పోరళ్ల కృష్ణ, గుమ్మిడెల్లి సైదారావు, కానుగుల వేణు, శాతరాజు పల్లి చందు, వరికొల్లు నగేష్, వరికొల్లు లక్ష్మీనారాయణ, సలహాదారులు కొల్లూరి పరుశు రాములు, ఎల్ఐసి భద్రయ్య, దునుకు వేలాద్రి పాల్గొని ముఖ్యఅతిథిగా హాజరైన వనజీవి రామయ్య సతీమణి జానమ్మను సన్మానించారు.

## నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారం పూర్తి చేయాలి...

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు కారణాలతో రిపోర్ట్ ఉండాలి**


**కామేపల్లి, సింగరేణి మండల తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

**సి కె న్యూస్ ప్రతినిధి:**నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

అదనపు కలెక్టర్, కామేపల్లి, సింగరేణి మండలాల తహసిల్దార్ కార్యాలయాలను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు, దానికి గల కారణాలను తెలియజేస్తూ నివేదిక అందించాలని తహసిల్దార్ లను ఆదేశించారు. ర్యాండెంగా తిరస్కరించిన దరఖాస్తులను క్రాస్ చెక్ చేయడం జరుగుతుందని, అనవసరంగా రెవెన్యూ సదస్సు దరఖాస్తులు తిరస్కరించినట్లు గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంతో పాటు ఆమోదించిన దరఖాస్తుల వివరాలను పూర్తిస్థాయిలో భూ భారతి పోర్టల్ లో 100 శాతం అప్ డేట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను ఎటువంటి తప్పిదాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులలో ఏదైనా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తహశీల్దార్లు సుధాకర్, రమేష్, నాయబ్ తహసీల్దార్ షఫీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కొత్తగూడెం కమ్మ సేవా సమితి వనభోజన మహోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల.



**సి కె న్యూస్ ప్రతినిధి:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం సెంట్రల్ పార్క్ లో జరిగిన కొత్తగూడెం నియోజకవర్గస్థాయి కమ్మ సేవా సమితి వనభోజన మహోత్సవంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముందుగా కొత్తగూడెం నియోజకవర్గంలో స్వర్గస్తులైన ప్రముఖ కమ్మ సేవా సమితి సభ్యులకు మంత్రి తుమ్మల శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంఘ సేవా సమితి సభ్యులను అభినందించి సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ ఆర్టిస్ట్ వందేమాతరం శ్రీనివాస్, కొప్పుల చంద్రశేఖర్,బిక్కసాని నాగేశ్వరరావు,కోటేశ్వరరావు తోపాటు కమ్మ సేవా సమితి సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరైనారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

టి యస్ యూ టి ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గా షేక్ రంజాన్




**సి కె న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం యూ టి ఎఫ్ భవన్ లో జరిగిన కుసుమంచి మండల 12వ మహాసభ మండల అధ్యక్షులు చిలకల శ్రీనివాసరావు గారి అధ్యక్షతన సమావేశం జరిగినది, ఈ సమావేశంలో టి యస్ యూ టి ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ గారు మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన డి ఏ లను మరియు బకాయిలను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, అదేవిధంగా ఉపాధ్యాయులకు టెట్ నుండి మినాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు, మరియు గత సంవత్సరం కులగనన చేసిన సర్వే రెమ్యూనరేషన్ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంవత్సరం కాలం దాటిన ఇంకా ఇవ్వలేదు రెమ్యూనరేషన్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా చిలకల శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా మండవ. నర్సయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరాజు నాగలక్ష్మి కోశాధికారిగా బాబురావు ఆడిటర్గా శ్రీనివాసరావు కార్యదర్శులుగా నరసింహారావు వీరబాబు జమీల్ పాషా పంతు ఉపేంద్ర జుబేదా బేగం మొదలగు వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# గరిష్టం 24 ఏళ్లు... దేశంలో అత్యధిక కాలం పనిచేసిన సీఎంలు వీరే!



బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో జేడీ (యూ) నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మరోసారి ఆ పదవిని అలకరించే అవకాశం ఉందని అంటున్నారు. అదే జరిగితే ఇది సరికొత్త రికార్డ్. ఈ నేపథ్యంలో దేశంలో ఎక్కువకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన టాప్ 10 నేతలు ఎవరనేది ఇప్పుడూ చూద్దామ్...!
అవును... ముఖ్యమంత్రి అనే సవాలుతో కూడుకున్న బాధ్యతలను ఎంపిక చేసిన కొద్దిమంది మాత్రమే ఎక్కువకలం ఆ పదవిని నిర్వహించే సామర్థ్యాన్ని ప్రదర్శించారు. ఈ క్రమంలో... సిక్కింకు పవన్ కుమార్ చామ్లింగ్ నుంచి, ఒడిశాకు నవీన్ పట్నాయక్ వరకూ ఈ నాయకులు తమ తమ రాష్ట్రాల్లో రాజకీయంగా, సామాజికంగా శాశ్వత ప్రభావాన్ని చూపించారు.

**పవన్ కుమార్ చామ్లింగ్ (24.165):**
స్వతంత్ర్య భారతదేశంలో ఇప్పటివరకూ అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన జాబితాలో టాప్ ప్లేస్ లో ఉన్నారు పవన్ కుమార్ చామ్లింగ్. సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ పార్టీకి చెందిన ఈయన.. సిక్కిం రాష్ట్ర ముఖ్యమంత్రిగా 24 సంవత్సరాల 165 రోజులు పని చేశారు. 1994 డిసెంబరు 12 నుంచి 2019 మే 26 వరకు ఆయన ఆ బాధ్యతల్లో ఉన్నారు. ఫలితంగా... ఎక్కువకాలం ముఖ్యమంత్రిగా పని చేసిన నేతల జాబితాలో ఫస్ట్ ప్లేస్ లో ఉన్నారు.

**నవీన్ పట్నాయక్ (24.99):**
పవన్ కుమార్ తర్వాత స్థానంలో నవీన్ పట్నాయక్ నిలిచారు. బిజూ జనతాదళ్ పార్టీకి చెందిన ఈయన 5 మార్చి 2000 నుంచి 12 జూన్ 2024 వరకూ ఒడిశా ముఖ్యమంత్రిగా అవిరామంగా పనిచేశారు. దీంతో... దేశంలోని రాష్ట్రాల్లో ఎక్కువకాలం ముఖ్యమంత్రిగా పని చేసిన నేతల జాబితాలో సెకండ్ ప్లేస్ లో ఉన్నారు.

**జ్యోతి బసు (23.137):**
పశ్చిమ బెంగాల్ లోనే కాదు భారతదేశంలోనే అత్యంత రాజకీయ చతురత కలిగిన నాయకుల్లో ఒకరిగా మంచి పేరు సంపాదించుకున్న జ్యోతి బసు.. పశ్చిమ బెంగాల్ కు ముఖ్యమంత్రిగా 23 సంవత్సరాల 137 రోజులు పని చేశారు. ఇందులో భాగంగా... జూన్ 21 1977 నుంచి నవంబర్ 5 – 2000 వరకూ ఆ పదవిలో కొనసాగారు.

**గెగాంగ్ అపాంగ్ (22.250):**
అరుణాచల్ ప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్రవేసుకున్న గెగాంగ్ అపాంగ్... తన పొలిటికల్ కెరీర్ లో నాలుగు పార్టీల నుంచి రెండు వేర్వేరు సార్లు కలిపి 22 సంవత్సరాల 250 రోజులు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఇందులో భాగంగా... 1980 జనవరి 18 నుంచి 1999 జనవరి 19 వరకూ మొదటి దఫా... భారత జాతీయ కాంగ్రెస్, అరుణాచల్ కాంగ్రెస్ పార్టీల నుంచి ముఖ్యమంత్రిగా పని చేశారు.
అనంతరం... 2003 ఆగస్టు 3 నుంచి 2007 ఏప్రిల్ 9 వరకూ రెండోసారి యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్, భారతీయ జనతాపార్టీ, భారత జాతీయ కాంగ్రెస్ ల నుంచి సీఎం పదవిలో కొనసాగారు. ఈ జాబితాలో థర్డ్ ప్లేస్ లో ఉన్నారు.

**లాల్ థన్వాల్లా (22.60):**
మిజోరాం రాష్ట్రానికి భారతీయ జాతీయ కాంగ్రెస్ పార్టీ నుంచి మూడు వేర్వేరు పర్యాయాల్లో 22 సంవత్సరాల 60 రోజులు ముఖ్యమంత్రిగా పని చేశారు లాల్ థన్వాల్లా. ఇందులో భాగంగా... 1984 మే 5 నుంచి 1986 ఆగస్టు 21 వరకూ మొదటి దఫాలో.. 1989 జనవరి 24 నుంచి 1998 డిసెంబర్ 3 వరకూ రెండో దఫాలో.. 2008 డిసెంబర్ 11 నుంచి 2018 డిసెంబర్ 15 వరకూ మూడో దఫాలో ఆ పదవిలో కొనసాగారు.

**వీరభద్ర సింగ్ (21.13):**
హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేశారు వీరభద్ర సింగ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అయిన ఆయన... నాలుగు వేర్వేరు పర్యాయాల్లో మొత్తంగా 21 సంవత్సరాల 13 రోజులు ఆ పదవిలో కొనసాగారు. సీఎంగా ఆయన పదవీకాలం 8 ఏప్రిల్ 1983 నుంచి 2017 డిసెంబర్ 27 వరకూ నాలుగు దఫాలుగా సాగింది.

**మాణిక్ సర్కార్ (19.363):**
త్రిపురకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు మాణిక్ సర్కార్. ఈయన హయాంలో త్రిపుర రూపురేఖలు మారినట్లు చెబుతారు. భారత కమ్యునిస్టు పార్టీ (మార్క్సిస్టు) పార్టీకి చెందిన ఈ సీనియర్ నాయకుడు త్రిపురను అవిరామంగా 19 సంవత్సరాల 363 రోజులు పాలించారు. ఇందులో భాగంగా... 1998 మారి 11 నుంచి 2018 మార్చి 9 వరకూ ఆ పదవిలో కొనసాగారు.

**నితీశ్ కుమార్ (19.89):**
తాజాగా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి గెలిచి ఉత్సాహంగా ఉన్న నితీశ్ కుమార్... ఆ రాష్ట్రానికి ఎక్కువకాలం ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఇందులో భాగంగా... 3 మార్చి 2000 నుంచి 11 మార్చి 2000 వరకూ సమతా పార్టీ నుంచి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన.. ఆ తర్వాత 24 నవంబర్ 2005 నుంచి ఇప్పటివరకూ (19 సంవత్సరాల 89 రోజులు!) ఆ పదవిలోనే కొనసాగుతున్నారు. ఎన్డీయే కూటమి నుంచి మళ్లీ సీఎం పగ్గాలు అందితే.. మరోసారి సీఎం అవుతారు!

**కరుణానిధి (18.362):**
ద్రవిడ ఉద్యమ నేపథ్యం నుంచి రాజకీయాల్లోకి వచ్చి.. తమిళ రాజకీయాలతోపాటు దక్షిణాది రాజకీయాలపైనా చెరగని ముద్రవేసిన కరుణానిధి.. నాలుగు దఫాల్లో 18 సంవత్సరాల 362 రోజులు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఇందులో భాగంగా... 10 ఫిబ్రవరి 1969న ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీ నుంచి తొలిసారి సీఎం అయిన ఆయన... నాలుగు దఫాలుగా 2011 మే 16వరకూ ఆ బాధ్యతల్లో కొనసాగారు!

**ప్రకాశ్ సింగ్ బాదల్ (18.350):**
పంజాబ్ రాష్ట్రానికి సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశారు ప్రకాశ్ సింగ్ బాదల్. ఇందులో భాగంగా... 27 మార్చి 1970 నుంచి 16 మార్చి 2017 వరకూ నాలుగు వేర్వేరు పర్యాయాల్లో మొత్తం 18 సంవత్సరాల 350 రోజులు.. శిరోమణి అకాలీ దళ్ పార్టీ నుంచి సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు.

# 90% కోటీశ్వరులు.. 53% క్రిమినల్ కేసులున్నవారు.. బీహార్ లో అంతేనా..?



బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో 202 స్థానాలు సంపాదించి చరిత్ర సృష్టించింది. మహాగట్ బంధన్ ను చతికిలపడేసింది. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... ఈ ఎమ్మెల్యేల్లో 90% మంది కోటీశ్వరులు కాగా.. 130 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి!అవును... బీహార్ లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో రెండు కూటముల నుంచి గెలిచిన మొత్తం 243 మంది ఎమెల్యేల ఆర్థిక పరిస్థితి, క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ కు సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫామ్స్ (ఏడీఆర్) నివేదిక తెరపైకి వచ్చింది. ఈ సందర్భంగా ఎన్నికైన ఎమ్మెల్యేల క్రిమినల్ బ్యాక్ గ్రౌండ్ పై షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పుడు ఈ విషయం సంచలనంగా మారింది.

**130 మందిపై క్రిమినల్ కేసులు!:**
ఏడీఆర్ నివేదిక ప్రకారం బీహార్ ఎన్నికల్లో గెలిచిన 243 మంది ఎమ్మెల్యేల్లో సుమారు 130 (50%) మందిపై క్రిమినల్ కేసులు ఉండగా... అందులో 102 (42%) మందిపై సీరియస్ క్రిమినల్ కేసులు ఉన్నాయి. అయితే... 2020తో పోలిస్తే ఈ సంఖ్య కాస్త తక్కువనే చెప్పాలి. ఆ దఫా విశ్లేషించబడిన 241 మందిలో 163 (68%) ఎమ్మెల్యేలు తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించారు! ఇదే క్రమంలో... 123 (51%) మంది తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలిపారు.

**హత్యా, హత్యాయత్నానికి సంబంధించి పాతిక మంది!:**
ఇదే సమయంలో హత్యకు సంబంధించిన కేసులు ప్రకటించి గెలిచిన అభ్యర్థులు ఆరు మంది ఉన్నారు. వీరంతా తమపై హత్యకు సంబంధించిన కేసులు (ఐపీసీ సెక్షన్ 302) ఉన్నట్లు ప్రకటించుకున్నారు. ఇదే సమయంలో.. గెలిచిన 19 మంది ఎమ్మెల్యేలు తమపై హత్యాయత్నానికి సంబంధించిన కేసులు (ఐపీసీ సెక్షన్ 307) ఉన్నట్లు ప్రకటించారు. ఇదే క్రమంలో గెలిచిన 9 మంది అభ్యర్థులు తమపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులున్నట్లు ప్రకటించారు.

**పార్టీల వారీగా క్రిమినల్, తీవ్రమైన క్రిమినల్ కేసులు!:**
పార్టీల వారీగా క్రిమినల్ కేసులు, తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్న అభ్యర్థుల విషయనికొస్తే...
బీజేపీ నుంచి గెలిచిన 89 మంది అభ్యర్థుల్లో 54 మందిపై క్రిమినల్ కేసులు, అందులో 43 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి.
జేడీ(యూ) నుంచి గెలిచిన 85 మంది అభ్యర్థుల్లో 31 మందిపై క్రిమినల్ కేసులో, అందులోని 23 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి.
ఆర్జేడీ నుంచి గెలిచిన 25 మంది అభ్యర్థుల్లో 18 మందిపై క్రిమినల్ కేసులు, అందులోని 14 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి.
లోక్ జనశక్తి పార్టీ (ఆర్వీ) నుంచి గెలిచిన 19 మంది అభ్యర్థుల్లో 11 మందిపై క్రిమినల్ కేసులు, అందులోని 10 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి.
కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన 6 మంది అభ్యర్థుల్లో 4 మందిపై క్రిమినల్ కేసులు ఉండగా.. అందులోని ముగ్గురుపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి.
ఎంఐఎం పార్టీ నుంచి గెలిచిన 5 మంది అభ్యర్థుల్లో ఐదుగురి పైనా క్రిమినల్ కేసులు ఉండగా.. అందులోని 4 గురిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి.

**ఎమ్మెల్యేల ఆర్థిక నేపథ్యం!:**
బీహార్ ఎన్నికల్లో ఎన్నికైన 243 మంది అభ్యర్థుల్లోనూ 218 (90%) మంది కొటీశ్వరులు కాగా... వీరి సగటు ఆస్తులు రూ.9.02 కోట్లు. 2020 బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విశ్లేషించబడిన 241 మందిలో 194 (81%) మంది ఎమ్మెల్యేలు కోటీశ్వరులు. నాడు వారి సగటు ఆస్తులు రూ.4.32 కోట్లు.

**పార్టీల వారీగా గెలిచిన కోటీశ్వరులు!:**
బీజేపీ నుంచి గెలిచిన 89 మందిలో 77 మంది.. జేడీ(యూ) నుంచి గెలిచిన 85 మందిలో 78 మంది.. ఆర్జేడీ నుంచి గెలిచిన 25 మందిలో 24 మంది.. లోక్ జనశక్తి పార్టీ (ఆర్వీ) నుంచి గెలిచిన 19 మందిలో 16 మంది.. కాంగ్రెస్ నుంచి గెలిచిన 6 మందిలో ఆరుగురూ.. ఎంఐఎం నుంచి గెలిచిన ఐదుగురిలో ఐదుమందీ కొటీశ్వరులుగా ఉన్నారు.

**విద్యార్హతల వివరాలు!:**
ఇక గెలిచిన అభ్యర్థుల విద్యార్హతల వివరాల విషయానికొస్తే... మొత్తం 243 మందిలో 84 మంది అభ్యర్థులు తమ విద్యార్హత 5వ తరగతి నుంచి 12వ తరగతి అని ప్రకటించగా... 147 మంది గ్రాడ్యుయేట్ లేదా అంతకంటే ఎక్కువ విద్యార్థత కలిగి ఉన్నట్లు ప్రకటించారు. ఇక మిగిలినవారిలో 5 మంది డిప్లమో హోల్డర్లు కాగా.. 7 మంది అభ్యర్థులు మాత్రం కేవలం అక్షరాస్యులమని మాత్రమే ప్రకటించారు.

# దుమ్ము లేపుతోన్న జెన్ జెడ్... తాజాగా మరో దేశానికి ఎఫెక్ట్!



ఇటీవల కాలంలో పలు సమస్యలపై స్పందించే విషయంలో జనరేషన్ జెడ్ ఏమాత్రం తగ్గడంలేదు. ఇందులో భాగంగా గతంలో బంగ్లాదేశ్ లోనూ, నేపాల్ లోనూ ప్రభుత్వాలను తలకిందులు చేసే విషయంలో వారి నిరసనలు కీలకంగా మారగా.. ఇటీవల పీఓకే లోనూ విద్యార్థులు పాక్ ప్రధాని, ఆర్మీ చీఫ్ లకు వ్యతిరేకంగా గళం ఎత్తారు. ఈ క్రమంలో మెక్సికోలోనూ జెన్ జెడ్ ఎఫెక్ట్ తెరపైకి వచ్చింది.
అవును... మెక్సికోలోని పశ్చిమ రాష్ట్రమైన మిచోకాన్ లోని ఉరుపాన్ (దివంగత) మేయర్ కార్లోస్ మాంజో మరణానంతరం జెన్–జెడ్ రోడ్లపైకి రావడం మొదలుపెట్టింది. ఈ సమయంలో మెక్సికోలో పెరుగుతున్న హింసను అరికట్టడంలో ప్రభుత్వ భద్రతా విధానాలు విఫలమయ్యాయని ఆరోపిస్తూ వేలాది మంది ప్రజలు, ప్రధానంగా జెన్–జెడ్ యువత నగరాల్లోని వీధుల్లోకి వచ్చారు.ఈ సందర్భంగా "కార్లోస్ చనిపోలేదు.. ప్రభుత్వమే అతన్ని చంపింది" అంటూ మెక్సికో నగరంలో ప్రదర్శనకారులు నినాదాలు చేశారు. ఇదే సమయంలో.. మెక్సికన్ అధ్యక్షురాలు క్లాడియా షీన్ బామ్ నివసించే, పనిచేసే నేషనల్ ప్యాలెస్ చుట్టూ ఉన్న లోహపు కంచెలను కూడా ముసుగులు ధరించిన నిరసనకారులు కూల్చివేశారు. దీంతో.. పోలీసులు టియర్ గ్యాస్ తో స్పందించారు.దీంతో... "మీరు కార్లోస్ మాంజోను కూడా ఇలాగే రక్షించాల్సింది" అని కొంతమంది నిరసనకారులు భద్రతా దళాలపై కేకలు వేసినట్లు మీడియా నివేదించింది. ఈ సందర్భంగా స్పందించిన మెక్సికో నగర భద్రతా అధిపతి పాబ్లో వాజ్క్వేజ్... చాలా సమయం ఈ నిరసనలు శాంతియుతంగానే కొనసాగాయని.. అయితే, మాస్కులు ధరించిన కొంతమంది హింసాత్మక చర్యలకు పాల్పడటంతో పరిస్థితి మారిందని తెలిపారు.ఈ ఘటనలో సుమారు 100 మంది పోలీసులు గాయపడ్డారని.. వారిలో 40 మందికి ఆస్పత్రిలో చికిత్స అవసరమని అన్నారు. ఇదే క్రమంలో మరో 20 మంది పౌరులు గాయపడగా, 20 మందిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అయితే... ఇది ప్రభుత్వానికి వ్యతిరేకంగా విదేశాల నుంచి ప్రచారం చేయబడిన ఉద్యమనని మెక్సికన్ అధ్యక్షురాలు అన్నారు!

# అబ్బాయిలకూ పీరియడ్స్ టాపిక్... మహిళా డాక్టర్ కీలక వ్యాఖ్యలు!



'సీత కష్టాలు సీతవైతే, పీత కష్టాలు పీతవి' అనేది నానుడి. అంటే ఈ సృష్టిలో ఏ జీవి కష్టాలు వాటికి ఉంటాయి.. అయితే, అవి వారి వారి పరిస్థితులకు అనుగుణంగా ఉంటాయి. ఇప్పుడు ఈ చర్చ ఎందుకంటే... పీరియడ్స్ విషయలో ఇటీవల రష్మిక చేసిన వ్యాఖ్యలు.. దీనిపై నెట్టింట జరుగుతున్న చర్చ.. తెరపైకి వస్తోన్న పలు నివేదికలు.. తాజాగా ఓ మహిళా వైద్యురాలు ఇచ్చిన వివరణ.అవును... నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఇటీవల "ది గర్ల్ ఫ్రెండ్" మూవీ రిలీజ్ నేపథ్యంలో జగపతిబాబు "జయమ్ము నిశ్చయమ్మురా" టాక్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పందిస్తూ.. మగాళ్లకు ఒకసారి పీరియడ్స్ వస్తే, ఆడవాళ్లు పడే బాధ అర్థమవుతుందని.. ఆ నొప్పి, అసౌకర్యం, మూడ్ స్వింగ్స్ అన్నీ అర్థం చేసుకోవాలంటే వారికి లైఫ్ లో ఒక్కసారైనా పీరియడ్స్ రావాలని అన్నారు!దీంతో ఈ వ్యాఖ్యలు ఒక్కసారిగా వైరల్ గా మారాయి. దీనిపై కొంతమంది అబ్బాయిల నుంచి కౌంటర్లు పడుతుండగా.. మరికొంతమంది నుంచి వివరణలు వస్తున్నాయి! మరోవైపు నెట్టింట దీనికి సమాధానంగా పలు నివేదికలు హల్ చల్ చేస్తున్నాయి! ఈ నేపథ్యంలో ఓ మహిళా డాక్టర్ ఈ విషయంపై చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.. ప్రశంశల వ్యాఖ్యలూ వినిపిస్తున్నాయి.దీనిపై స్పందించిన సదరు మహిళా వైద్యురాలు... నేను అమ్మాయిగా పుట్టాను, దీనివాల్లే నాకు పీరియడ్స్ వస్తున్నాయి.. అబ్బాయిగా పుట్టుంటే బాగుండేది అని కొంతమంది అనుకుంటారు కానీ.. అమ్మాయిగా పుట్టడం అనేది ఒక వరం, అది వీక్ నెస్ కానే కాదని.. ఈ పీరియడ్స్ వల్లే ఈ సృష్టి నిలుస్తుందని అన్నారు. అమ్మాయిలకు ఈస్ట్రోజన్, ప్రొజెస్ట్రాన్ అనే హార్మోన్స్ వల్ల 'పీఎంఎస్' (ప్రీమెన్స్ట్రుయల్ సింట్రోం) సింటమ్స్ ఉంటాయని తెలిపారు.అయితే... ఇవే హార్మోన్లు అబ్బాయిలలోనూ ఉంటాయని.. వారిలో ఈ హార్మోన్స్ మార్పుల వల్ల నిద్ర, శక్తి, మూడ్ అన్నీ డిస్టబ్ అవుతాయని తెలిపారు. వీటితో పాటు మగాళ్లలో టెస్టోస్టిరాన్ హార్మోన్ లో మార్పులు ఎక్కువగా జరుగుతుంటాయని తెలిపారు. దీనివల్ల ఇరిటేషన్, మూడ్ స్వింగ్స్ ఉంటాయని అన్నారు. వాస్తవానికి అమ్మాయిలకు పీఎంఎస్ వస్తే ఇంట్లో కేర్, భర్త కేర్ దొరుకుతుందని తెలిపారు.కానీ... 'మేల్స్ కి పీఎంఎస్ వస్తే'? అనే కీలక ప్రశ్నను ఆమె సంధించారు. ఈ సందర్భంగా.. చిన్నప్పటి నుంచీ "నువ్వు అబ్బాయివిరా నువ్వు ఏడవకూడదు.. గట్టిగా ఉండాలి" అని చెప్పారని.. వాళ్లకు నిజంగా చాలా డిస్టబెన్స్ ఉంటుందని వెల్లడించారు! పీఎంఎస్ అంటే డ్రామా కాదు హార్మోన్స్ అని గుర్తుపెట్టుకోవాలని ఆమె సూచించారు.

# ఆ హీరోకి ఇప్పటికీ బుజ్జి తమ్ముడే!



బాల్యంలో పిలుపులు ఎంతో ముద్దుగా ఉంటాయి. పెరిగి పెద్ద అయ్యే కొద్ది ఆ పిలుపులు దూరమవుతుంటాయి. కుటుంబంలో కొత్త సభ్యులు యాడ్ అయ్యే కొద్ది వ్యత్యాసాలు పెరుగుతుంటాయి. భర్త, భార్య, పిల్లలు అంటూ కొత్త బంధాలు ఏర్పడుతుంటాయి. దీంతో అన్నదమ్ముల మధ్య దూరం కూడా పెరగడం సహజమే. దీంతో ఇంట్లో చిన్న వాళ్లు కొన్ని రకాల ఆప్యాయతలకు దూరమవుతుంటారు. చిరంజీవికి తమ్ముళ్లు నాగబాబు, పవన్ కళ్యాణ్ అంటే ఎంతో ఇష్టం. ఇంట్లో ఇద్దరు చిన్న వారు కావడంతో? చిరంజీవి వారిద్దర్ని ఎంతో ప్రేమగా చూస్తారు. అన్నయ్యలు అంటే తమ్ముళ్లు అంతే విధేయతతో ఉంటారు. చిన్నప్పుడు వారిపై చూపించే ప్రేమని ఇప్పుడు వాళ్ల తనయులపై చూపిస్తుంటారు. వరుణ్ తేజ్ ని చిరంజీవి ఇప్పటికీ ఎంతో ముద్దు చేస్తుంటారు. తాజాగా అల్లు ఫ్యామిలీ బాండింగ్ ఎలా ఉంటుందన్నది తెలిసింది. బన్నీకి ..శిరీష్ అంటే ఎంత ఇష్టమో చెప్పాల్సిన పనిలేదు. ఇంట్లో అందరికంటే చిన్న వాడు కావడంతో? ఇప్పటికీ ఎంతో ప్రేమిస్తాడు. తనలా తమ్ముడు కూడా పెద్ద స్టార్ అవ్వాలని ఎంతో ఆశ పడ్డాడు. కానీ ఆ కోరిక ఇంకా నెరవేరలేదు. శిరీష్ విషయంలో బన్నీకి అదో అసంతృప్తి అని చాలా సందర్భాల్లో బన్నీ ఓపెన్ అయ్యాడు. తాజాగా శిరీష్ ని బన్నీ ఎలా పిలిచేవారో వెలుగులోకి వచ్చింది. శిరీష్ చిన్నగా ఉన్నసమయంలో బుజ్జి తమ్ముడు అని ఎంతో ప్రేమగా పిలుస్తానన్నారు. శిరీష్ అంటే తనకు ఇప్పటికీ అదే ఇష్టమని.. పెరిగి పెద్ద వాడు అయినా? ఇద్దరి మధ్య రిలేషన్ అంతే సాలిడ్ గా ఉందన్నాడు. ఇప్పటికీ తనని బుజ్జి తమ్ముడు అనే ఇంట్లో పిలుస్తానన్నారు. తెలుగు లోగిళ్లలో ఇలాంటి పిలులుపు ఎంతో ఆప్యాయతను తెలియజేస్తుంటాయి. తమకంటే చిన్న వారిని చిన్నా, బిజ్జి, బుజ్జోడు అంటూ సంబోధిస్తుంటారు. %-% దంగల్%-% సినిమాలో సీన్ లో అమీరా?న్ ని కూడా ఓ బాలుడిని ఇలా రారా? బుజ్జోడా? అంటూ పిలుస్తాడు. అప్పట్లో ఆ సంభాషణ తెలుగు ఆడియన్స్ కి ఎంతో కనెక్ట్ అయింది. ఇక అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్న సంగతి తెలిసిందే. నయనికతో కలిసి ఏడడుగులు వేయనున్నాడు. ఈ క్రమంలో ఇరువురి నిశ్చితార్థం ఇటీవల జరిగింది. చాలా కాలంగా పెళ్లి చేసుకోవాలని ఇంట్లో ఒత్తిడి చేస్తున్నా? ఇంతకాలం స్కిప్ కొట్టుకుంటూ వచ్చాడు. తుదిగా వివాహ గడియలు రావడంతో ధాంపత్య జీవితంలోకి రెడీ అవుతున్నాడు. నటుడిగా చివరిగా %-%బడ్డీ%-% సినిమాతో గత ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే.





# బ్లాక్ అవుట్ ఫిట్ లో ఆకట్టుకుంటున్న కనకావతి..

సాధారణంగా ఇండస్ట్రీలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలి అంటే సినిమాలలో మంచి పాత్రలైనా పడాలి. లేదా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ అయినా ఎక్కువగా ఉండాలి. ఇకపోతే అదృష్టం ఉంటేనే సరైన పాత్రలు లభిస్తాయని ఇప్పటికే ఎంతోమంది నిరూపించారు కూడా. మరి కొంతమంది ఇటు సోషల్ మీడియా ఫ్లాట్ ఫార్మ్ ను వేదికగా చేసుకొని తమ అందాలతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇకపోతే గ్లామర్ తోనే కాదు సాంప్రదాయంగా కూడా ఆకట్టుకుంటున్న హీరోయిన్స్ లేకపోలేదు.. అలాంటి వారిలో ప్రథమంగా వినిపించే పేరు రుక్మిణి వసంత్.

సప్తసాగరాలు దాటి అనే కన్నడ సినిమాతో ఇటు తెలుగు ప్రేక్షకులను కూడా పలకరించిన రుక్మిణి వసంత్.. 2024లో వచ్చిన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈమె రిషబ్ శెట్టి హీరోగా వచ్చిన కాంతార 2లో కనకావతి పాత్ర పోషించి అబ్బురపరిచింది. ముఖ్యంగా యువరాణి పాత్రలో నటించిన ఈమె నెగటివ్ షేడ్స్ లో కనిపించి.. తన నటనతో ఒక సందర్భంలో హీరోనే డామినేట్ చేసింది అనడంలో సందేహం లేదు. అంతలా తన నటనతో ఆకట్టుకుని పాన్ ఇండియా హీరోయిన్ గా పేరు సొంతం చేసుకున్న రుక్మిణి వసంత్ ప్రస్తుతం ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో వస్తున్న ఎన్టీఆర్ 31 సినిమాలో నటిస్తోంది.

అలాగే ప్రముఖ కన్నడ హీరో యష్ హీరోగా నటిస్తున్న టాక్సిక్ సినిమాలో కూడా ఈమె హీరోయిన్గా అవకాశం దక్కించుకుంది. ఇక అలా ఇప్పుడు ఏకంగా రెండు పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా మారిన రుక్మిణి వసంత్ మరొకవైపు అభిమానులను అలరించడానికి సోషల్ మీడియాలో యాక్టివ్ గా మారిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ చిత్రంలో కనకావతీ పాత్రలో నటించిన ఈమె.. ఆ పాత్ర నుండి కొద్ది రోజులు తేరుకోలేకపోయింది. అందులో భాగంగానే యువరాణిలా తన గెటప్లతో అభిమానులను ఆకట్టుకుంది. రోజుకొక సాంప్రదాయ వేషధారణతో అబ్బురపరిచింది. దీనిని చూసిన అభిమానులు కాంతార నుంచి ఇంకా బయటపడలేకపోతోంది అనే కామెంట్ కూడా చేశారు.



అయితే ఇప్పుడిప్పుడే తన మేకోవర్లో మార్పులు చేసుకుంటుంది ఈ ముద్దుగుమ్మ.. తాజాగా క్రీమ్ కలర్ ప్యాంట్ , బ్లాక్ కలర్ టీ షర్ట్ ధరించి తన అందంతో ఆకట్టుకుంది.. ముఖ్యంగా ఇందులో టీనేజ్ అమ్మాయిలా కనిపిస్తూ.. హొయలు పోయింది. పైగా జుట్టును సరళంగా వదిలేసిన రుక్మిణి వసంత్ తన అందంతో.. చిరునవ్వుతో అభిమానుల హృదయాలలో చెరగని ముద్ర వేసుకుంటుంది. ఇక చేతిలో పుస్తకంతో అందరినీ ఆకట్టుకుంది రుక్మిణి వసంత్ ప్రస్తుతం ఈమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇప్పుడిప్పుడే తన అందంతో నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. ఇటు సోషల్ మీడియాలో కూడా ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడింది. ఏదేమైనా రుక్మిణి వసంత్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.